www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 19 మార్చి 2023



పునీత్ సాగర్ అభియాన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఎన్‌సిసి కాడెట్లు శనివారం ఉదయం దర్గామిట్ట స్వర్ణాల చెరువు వద్ద పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బివి నగర్‌లోని కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించారు. మోడీ స్ఫూర్తితో లెఫ్టినెంట్ కమాండర్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు దర్గామిట్టలోని స్వర్ణాల చెరువు పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అనంతరం నరేంద్ర బాబు మాట్లాడుతూ నదులు, సముద్రాలు, చెరువులు, సరస్సులు, కొలను, తదితరాలను పవిత్రంగా, పరిశుభ్రంగా ఉంచుకోవడమే పునీత్ సాగర్ అభియాన్ ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రజలను చైతన్య పరచడానికి ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పి.ఐ.స్టాఫ్ సమోటా, రాకేష్ కుమార్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి భారీ విజయం..!

తూర్పు రాయలసీమ (చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం) గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎంఎల్‌సిగా టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఘన విజయం సాధించారు. తన సమీప అభ్యర్థి పి. శ్యామ్ ప్రసాద్‌రెడ్డిపై 34,110 ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు 1,24,181 ఓట్లు రాగ, వైసిపి అభ్యర్థి 90,071 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డికి 30 వేల ఓట్లు వచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేక ంగా గ్రాడ్యుయేట్లు తన నిరసన తెలిపారు. టిడిపి విజయం కన్నా ప్రజలకు ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఓటర్లు ఓపిగ్గా క్యూల్లో నిలబడి తమ హక్కును వినియోగిం చుకున్నారు. టీచర్లు తటపటాయించినా, గ్రాడ్యుయేట్ మాత్రం కూడబ లుకున్నట్లు తీర్పు చెప్పడం అందరినీ ఆశ్యర్యానికి గురిచేస్తుంది..వైసివి గెలుస్తుందని కోట్లలో బెట్టింగ్‌లు పెట్టారు. అందరూ చేతులు కాల్చుకున్నారు.

- 34,110 ఓట్ల మెజార్టీ
- ప్రజాతీర్పు టిడిపి నేతలకే షాక్
- వైసిపి నేతల అతివిశ్వాసానికి చెక్
- ప్రభుత్వ వ్యతిరేక తీర్పు
- చెల్లని ఓట్లు 29,790
- కోట్లలో బెట్టింగ్‌లు

కలెక్టర్ నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న ఎంఎల్‌సి కె. శ్రీకాంత్

కె.శ్రీకాంత్
ఎంఎల్‌సి బయోడేటా
పేరు: కంచర్ల శ్రీకాంత్ చౌదరి
తండ్రి పేరు : కంచర్ల రామయ్య
స్వగ్రామం : కందుకూరు
పుట్టిన తేది : 25-07-1980
విద్యార్హతలు : బిటెక్, ఎంబిఎ
2005లో తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీలో బిటెక్, 2017లో తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీలో ఎంబిఎ పూర్తి చేశారు. 2018లో యూనివర్సిటీ ఆఫ్ ఆసియా నుంచి డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం : ప్రకాశం ఎడ్యుకేషన్ గ్రూప్ డైరెక్టర్, కంచర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ భారీ విజయం సొంతం చేసుకున్నారు. తొలిసారి ఆ పార్టీ ఈ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రకాశం జిల్లా కందుకూరు ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ గతంలో జెడ్‌పిటిసిగా పోటీ చేశారు. ఈ విజయం టిడిపి నాయకులే షాక్‌కు గురిచేస్తుంది. వైసివికి ఊహించని షాక్‌కు గురయ్యారు. పిడిఎఫ్‌కు బలమైన స్థానంగా ఉండగా, టిడిపి నేతలు తమ ఉనికిని చాటుకోడానికి పోటీ పెట్టారు. తొలుత ప్రచారం పెద్దగా చేయలేదు. చివరి వారంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతోపాటు, ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం తూర్పు రాయలసీమ నియోజకవర్గంపై దృష్టిపెట్టారు. విస్తృతంగా ప్రచారం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అందరూ మౌనంగా ఉన్నారు తప్ప ఏమీ మాట్లాడలేదు. తాము మూడో స్థానంలో ఉంటామని ఆపార్టీనేత లందరూ భావించారు. ఓటింగ్ సమ యంలో ఓటర్లు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారు. గంటల తరబడి క్యూల్లో నిలబడి దొంగ ఓటర్లు, ప్రభుత్వ అనుకూల ఓటర్లుగా అందరూ భావించారు. టీచర్లకు నగదు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అందజేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు ఒక్క రూపాయి ఇవ్వలేదు. జగన్ సంక్షేమ పథకాలు ఓట్ల రూపంలో తనకు పడిపోతాయని వైసిపి ఎంఎల్‌ఎలు, నేతలు, కార్యకర్తలు భావించారు. వైసిపికి ఓటర్లు ఇచ్చిన తీర్పుతో నోట మాట రావడం లేదు. ఎక్కడ పది మంది ఉన్నా ఎంఎల్‌సి ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. ఈనెల 16 ఉదయం 8 గంటలకు ప్రారం భమైన ఓట్లు లెక్కింపు శనివారం మధ్యాహ్నంకి పూర్తయింది. ఎలిమినేషన్ కౌంటింగ్ ప్రాధాన్యతా ప్రక్రియ విధానంతో మొత్తం 2,48,360 ఓట్లకు గానూ కంచర్ల శ్రీకాంత్ కు 1,24,181 ఓట్లు, శ్యామ్ ప్రసాద్ పెర్నాటి కి 90,071 ఓట్లు వచ్చాయి. 34,110 ఓట్లు భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థి గెలిచారు. ఈ విషయంతో టిడిపిలో జోష్ కనిపి స్తోంది. టీచర్స్ ఎంఎల్‌సి గెలిచినా వైసిపి నేతల్లో ఆనందం కలిపించడం లేదు. ఎన్నికల్లో ప్రాధాన్యతా ప్రకారం ఓట్ల లెక్కింపులో కంచర్ల శ్రీకాంత్‌కు ఎన్నికల కమిషన్ ప్రకటనతో డిక్లరేషన్‌ను రిటర్నింగ్ అధికారి, చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎం.హరి నారాయణన్ అందజేశారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి విజయబాబు

వరల్డ్ వాటర్‌డేపై ముందస్తు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: పురపాల సంఘంలో మండల న్యాయ సేవ సమితి చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయబాబు ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్ డే పై ముందస్తు అవగాహన సదస్సు శనివారం జరిగింది. ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించడం, ప్రజలందరికీ పరిశుభ్రత పై అవగాహన కల్పించడంలో భాగంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా ఎన్ విజయబాబు మాట్లాడుతూ ప్రజలందరూ తప్పనిసరిగా వాటర్‌ని పరిరక్షించాలని ప్రతి ఇంటిలోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకు పోయేటట్టు చూడమని అదే విధంగా అందరూ వాటర్‌ను వథా చేయకుండా తాగునీటకే వాడాలని చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, ఎజిపి కె హరికోటేశ్వరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎస్ పవన్ కుమార్, అడ్వకేట్ రమేష్, పురపాలక సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి శ్రీకాంత్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు:మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసి అఖండ విజయం సాధించిన కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీనిచిత్తూరు నగరంలో శనివారం గోచిపాతల మోషే మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వనాధపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, రావుల రవి, పాలూరు, సూరే వినోద్ రెడ్డి, కూడలి భాస్కర్ రావు, రాచగల్లు శివయ్య శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

ప్రాథమిక దశలోనే గుర్తించాలి

-నెల రోజుల పాటు నారాయణలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రొస్టేట్ గ్రంథి, కిడ్నీలలో రాళ్ల సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి వైద్యసేవలు తీసు కోవడం ద్వారా ప్రమాద స్థాయిని నివారించడం సాధ్యమౌతుందని నారాయణ వైద్యశాల డాక్టర్లు పేర్కొన్నారు. శనివారం నారాయణ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ రెడ్డి ఛాంబర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యశాల ఎజిఎం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు మెరుగైన వైద్యసేవల ందించేందుకు నారాయణ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల యాజమాన్యం వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకు వస్తుంటామన్నారు. అందులో భాగంగా నారాయణ యాజమాన్యం, మెడికల్ సూపరింటెండెంట్ కలిసి నారాయణ యూరాలజి సూపర్ స్పెషాలిటీ విభాగం డాక్టర్ల సలహాలతో సరికొత్త ప్యాకేజీతో రూ.2 వేల విలువ చేసే పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఎటువంటి అనారోగ్య సమస్యలతో బాధపడకూడదన్న మంచి ఆలోచనే ఈ ప్యాకేజీ ప్రధాన లక్ష్యమన్నారు. నెల రోజుల పాటు అందుబాటులో ఉండే ఈ ప్యాకేజిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఒక హెల్ప్ డెస్కు, రెండు ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేశామన్నారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్యాకేజిలో యూరాలజిస్ట్ కన్సల్టేషన్, అల్ట్రాసౌండ్ స్కాన్ (అబ్డామిన్), ఎక్స్‌రే , సీరం క్రియాటినిన్, మూత్రదార పరీక్ష, యూరోఫ్లోమెట్రీ, హెచ్‌బి, టిసి, బిసి, పరీక్షలు రూ. 2 వేలకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా డాక్టర్ల సలహా,సూచనల మేరకు సిటి స్కాన్ పరీక్ష 50 శాతం రాయితీతో నిర్వహిస్తామన్నారు. నారాయణ హాస్పిటల్ యూరాలజిస్టు డాక్టర్ శ్రీధర్ , డాక్టర్ లక్ష్మీరమేష్‌లు మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు తదితర కారణాలతో వయస్సుతో నిమిత్తం లేకుండా కిడ్నీలో రాళ్లు, మూత్రనాళంలో రాళ్లు, బ్లాడర్ లో రాళ్లు, మూత్రంలో మంట, తెలియకుండా మూత్రం కారిపోవడం వంటి అనారోగ్య సమస్యలు అధికం అవుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ అనారోగ్య సమస్యలే కాకుండా మూత్రాశయ కేన్సర్, వాంతులతో కూడిన పక్కటెముకలలో నొప్పి, కాళ్లు, ముఖము వాపు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు నారాయణ వైద్యశాల యూరాలజి విభాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్యాకేజిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ ఉచిత హెల్త్ ప్యాకేజి కోసం నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజి విభాగంలో ప్రత్యేక హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశామన్నారు. నేటి నుంచి ఏప్రియల్ 19వ తేది వరకు ఉదయం 8 గంటల నుంచి 9గంటలలోపు సంప్రదించాలన్నారు. అపాయింట్మెంట్ ఇతర సమాచారం కోసం 9640100555, 7331170063 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

ప్రజాశక్తి-నెల్లూరు:గతేడాది రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా ఈ ఏడాది ప్రకటించిన బడ్జెట్‌లో నిధులు కేటాయింపు జరిగిందని, ఓ పథకం ప్రకారం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని అఖిల పక్ష రైతు సంఘాలు పేర్కొన్నాయి. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షరైతు సంఘం నాయకులు గంగపట్నం రమణయ్య , చిరసాని కోటి రెడ్డి లు మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు తగ్గించడమే కాకుండా రైతుల ఆత్మహత్యలకు ఇచ్చేటివంటి ఎక్స్గ్రేషియా నిధులు కుదించడం చాలా బాధాకరమన్నారు. గతబడ్జెట్ లో ఇచ్చినటువంటి నిధులు సరిగా కేటాయింపులు సరిగా చేయలేదని, ఈ ఏడాది అయినా కేటాయింపులు సరిగా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం అకాల వర్షాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా త్వరిగతిన ధాన్యాన్ని కొనుకుగోలు చేసి, రైతులకు మద్దతు ధర కల్పించే విధంగా అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్.ఎల్.ఆర్ 34449 రకాన్ని పండించే ప్రాంతాలలో ఆర్.బి.కె. కేంద్రాలద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని , ఇతర రకాలను పండించే ప్రాంతాలలో భయటప్రాంతాలనుంచి మిల్లర్లను పిలిపించి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా రైతులకు సహాయపడాలని అధికారులను కోరారు. రైతుల సమస్యల మీద త్వరలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తీసుకోబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ షేక్.షానవాజ్ , కాంగ్రెస్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, సి.పి.ఐ జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర, వెంకటేశ్వర్లు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు

ప్రజాశక్తి-నెల్లూరు:ఈ నెల చివరినాటికి వ్యవసాయ విద్యుత్తు సర్వీసులన్నింటిని మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడిసిఎల్)డైరెక్టర్ టెక్నికల్ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు జిల్లాలోని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన విద్యుత్తు శాఖ అధికారులతో స్కాడ బిల్డింగ్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనిస్ నందు విద్యుత్ సర్వీసు మీటర్ లను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. వేసవిలో విద్యుత్తు వినియోగం అధికంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్స్ ను తరచుగా అధికారులు తనిఖీ చేస్తు ఉండాలన్నారు. సబ్ స్టేషన్స్ లో పని చేయు ఉద్యోగస్తులు 8 గంటలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేయాలని తెలిపారు. ఎక్కడైనా లో వోల్టేజ్ సమస్య ఉంటే వెంటనే గుర్తించి అదనపు ట్రాన్స్ఫార్మర్స్ కు ప్రతిపాదనలు పంపాలని అదేశించారు.అదే సమయంలో సంస్థ కు రావలసిన రెవెన్యూ బకాయిలను వెంటనే వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలు రాబట్టడం సంస్థ ఉద్యోగులందరి ప్రథమ బాధ్యత అన్నారు. అధికారులు , సంస్థ ఉద్యోగులు వినియోగదారునికి డిజిటల్ పేమెంట్ లపై అవగాహన కల్పించాలని తెలిపారు. అడిషనల్ లోడ్ లను గుర్తించాలని ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతుంటే గుర్తించి అటువంటి వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. 33 కె.వి.లైన్స్ , 11 కె.వి.లైన్స్ లను నిరంతరం పెట్రోలింగ్ చేయాలని తెలిపారు. వినియోగదారునికి సంతప్తి కర సేవలు ఎప్పుడు అందించగలమో అప్పుడే సంస్థ కు మంచి పేరు వస్తుందన్నారు .విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రమాదాల వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందని, విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు చేసే సమయంలో ఎల్సి తీసుకోవాలని, కార్మికుడు పనులు ప్రారంభించే సమయంలో మరో మారు విద్యుత్తు సరఫరా అవుతుందా.. లేదా తనిఖీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, అకౌంట్స్ ఆఫీసర్ విజిత అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో ఎంఎల్‌సిగా శ్రీకాంత్ గెలుపు

ప్రజాశక్తి-కందుకూరు: శాసనమండలి సభ్యులుగా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ భారీ మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. ఈ నెల 13వ తేదీ జరిగిన శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కంచర్ల శ్రీకాంత్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించినట్లు శుక్రవారం రాత్రి ప్రకటించి డిక్లరెషన్ ఫారం అందించారు. మొత్తం 2,48,360 ఓట్లు లెక్కించగా టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు 1,24,281 ఓట్లు వచ్చాయి.

వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి 90,071 ఓట్లు వచ్చాయి. శ్రీకాంత్ 34,108 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుండి చివరి రౌండ్ వరకు కంచర్ల శ్రీకాంత్ మెజార్టీని కొనసాగించారు. మెజార్టీ భారీగా ఉన్న మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. అందులో శ్రీకాంత్‌కు మెజార్టీ రావడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు శ్రీకాంత్ విజయం సాధించినట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. కందుకూరుకు చెందిన శ్రీకాంత్ ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలవడంతో ఆయన సన్నిహితులు, స్నేహితులతో పాటు టిడిపి శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యులను కలిసి అభినందనలు తెలియజేశారు.

ఉన్నత చదువులతోనే లక్ష్యాలు సాధ్యం

ప్రజాశక్తి-పొదలకూరు:విద్యార్థులు పఠనాసక్తిని పెంచుకొని ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అమరావతి పాఠశాల కరస్పాండెంట్ కె. సురేష్ పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో సరస్వతి పూజను విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మధ్యాహ్నం నుంచి పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఫేర్ వెల్ డే వేడుకను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనలను, సహచరుల అనుబంధాలను నెమరువేసు కున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల డాన్సులు,పాటలు,కామెడీ స్కిట్లు పలువురిని అలరించాయి.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతూ పాఠశాలలో చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులకు (పదవతరగతి) ఫేర్వెల్ పార్టీ ఇవ్వడం ఆనవాయితిగా వస్తుందని దానిలో భాగంగానే విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వీటికి తీయడానికి ఒక మంచి అవకాశం అని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక

ప్రజాశక్తి-నెల్లూరు :సమాజంలో షెడ్యూల్డ్ కులాలకు మరింతగా ఆర్థిక ప్రయోజనం కలిగేలా రూపొందించిన షెడ్యూల్డ్ కులాల అభివద్ధి కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. షెడ్యూల్డ్ కులాల అభివద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలపై శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమాజంలో షెడ్యూల్డ్ కులాలు ప్రయోజనం పొందేలా, వారి అభివద్ధికి తగిన నిధులు కేటాయించేలా ,ప్రభుత్వం సామాజిక-ఆర్థిక సమ్మేళన వ్యూహంలో భాగంగా, ఎస్‌సిల కోసం రూపొందించిన అభివద్ధి కార్యాచరణ ప్రణాళిక (డిఎపిఎస్‌సి)ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, ఎల్.డి.ఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, ఎస్.సి కార్పొరేషన్ ఇ.డి సారయ్య, డ్వామా పి.డి. వెంకట్రావు, భూగర్భ జల శాఖ, పరిశ్రమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పత్తి ధర పతనం

ప్రజాశక్తి-గుడ్లూరు

రైతులకి తెల్ల బంగారంగా లాభాలు తెచ్చిపెట్టే పత్తి ఏడాది ధరలు పతనం దిశగా మార్కెట్ ఉండడంతో పత్తి సాగు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది క్వింటా పత్తి ధర రూ.12 వేల నుంచి రూ.13వేల ధర పలికింది. దీంతో లాభాలు వచ్చాయి. గతేడాది పత్తి ధర ఆశా జనకంగా ఉండడంతో ఈ ఏడాది మండలంలో విస్తారంగా పత్తి సాగు చేపట్టారు. రాళ్లపాడు రిజర్వాయర్ కింద వరి ధాన్యంకు బదులు పత్తి సాగు పైనే రైతులు ముగ్గురు అంతేకాక బోరు బావుల కింద పత్తి సాగు చేపట్టారు. సుమారు రిజర్వాయర్ కింద 16 వేల ఎకరాలు బోరు బావులు కింద ఎకరాలు పత్తి సాగు చేపట్టారు. మార్చి నుంచి మార్కెట్లో ధర నిన్నటి వరకు క్వింటా రూ.7వేలు ఉండగా శనివారం నుంచి క్వింటా రూ.6వేలకు పడిపోయింది. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఎకరంలో పత్తి సాగు చేయడానికి పెట్టుబడులు రూ.40 వేల పైచిలుకే అవుతుందని ఎకరానికి 6 నుంచి 7 క్వింటాలు మాత్రమే దిగుబడులు వస్తున్నట్లు రైతులు తెలిపారు. ధరలు పతనం కావడంతో పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు తెలియజేస్తున్నారు. గుడ్లూరుకు చెందిన పత్తి రైతు మల్లికార్జున్ రెడ్డి, కె. మాలకొండా రెడ్డిలు తెలిపారు.

:సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు

టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడాన్ని పురస్కరించుకొని మండలంలోని కోవెరపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శనివారం నిర్వహిం చిన విజయోత్సవ సంబరం అంబరాన్నంటింది. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు జరిగిన ఈ విజయోత్సవ వేడుకల్లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గంగపట్నం సుధీర్ బాబు, తలమంచి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. బ్యాండ్ మేళాలు, తప్పెట్లు, బాణాసంచా వేడుకలతో అంగరంగ వైభవంగా విజయోత్సవ ర్యాలీ సాగింది. జై తెలుగుదేశం, జై చంద్రబాబు నాయుడు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ విజయానికి తొలిమెట్టుగా ఎమ్మెల్సీ ఫలితాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి తమ చేటుకున్నారు. శ్రీకాంత్ గెలుపు పై హర్షం వ్యక్తం చేశారు.

ముందస్తు ఉగాది వేడుకలు..!

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రపంచ తెలుగు సమైఖ్య చైర్మన్ పి.వి సాయి తెలిపారు. శనివారం నగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నేడు సాయంత్రం 4.30 నుంచి 7.30 గంట వరకు కనుపర్తిపాడు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్య గత 30 సంవత్సరాలుగా ప్రతి రెండు సంవత్సరాలకోసారి దేశ, విదేశాల్లో అంతర్జాతీయ ద్వైవార్షిక తెలుగు మహాసభలను నిర్వహిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారిలో ముఖ్యంగా యువతలో తెలుగుభాష పట్ల, సంస్కృతీ, సంప్రదాయాల పట్ల మక్కువ కలిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఇప్పటి వరకు చెన్నై, న్యూఢిల్లీ, హైదరాబాద్, సింగపూర్, విశాఖ , బెంగళూరు, దుబాయ్, విజయవాడ, కౌలాలంపూర్ నగరాల్లో ద్వైవార్షిక అంతర్జాతీయ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో తెలుగురాని ,మరచిన వారికి ఉచిత బోధనా తరగతులు నిర్వహిస్తూ, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తూ వారు తెలుగు మాట్లాడి, రాయగలిగేట్లు చేస్తున్నది ప్రపంచ తెలుగు సమాఖ్య. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాలను ఓ వేదిక పైకి చేర్చాలన్న సంకల్పంతో, 'సంఘీభావమే. బలం' అన్న సూక్తిని ఆదర్శంగా తీసుకొని 1993లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్.టి. రామారావు ప్రారంభింపబడిన ప్రపంచ తెలుగు సమాఖ్య గతంలో డాక్టర్ జెంగుస్వామి నాయుడు , డాక్టర్ వి.ఎల్. దత్ , డాక్టర్ డి.వి.ఎస్. రాజు, ఇప్పుడు డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్ లాంటి వారి అధ్యక్షతన తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయా లను కళలను పరిరక్షిస్తూ, కళాకారులను పరిపోషిస్తూ తెలుగు జాతి అభ్యున్నతికి ప్రపంచ వ్యాప్తంగా తనవంతు కషి చేస్తుందన్నారు. నేడు జరిగే ఉత్సవాలకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని, ఉపాధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని, తెలిపారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కందుకూరు నుంచి ఇద్దరు ఎంఎల్‌సిలు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం నుంచి ఇద్దరు శాసన మండల సభ్యులుగా ఎన్నికయ్యారు. ఒకరు తూమాటి మాధవరావు మరొకరు నూతనంగా ఎన్నుకోబడిన కంచర్ల శ్రీకాంత్ ఇద్దరు కందుకూరు పట్టణంలోనే నివాసం ఉంటున్నారు. మాధవరావు, శ్రీకాంత్ ఇద్దరు వలేటివారిపాలెం మండలం వాసులు. శ్రీకాంత్ స్వగ్రామం అత్తంటివారిపాలెం తూ మాటి మాధవరావు అదే మండలం పొలినేనిపాలెం గ్రామం. శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య జర్నలిస్టుగా చాలా కాలం పని చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా కొంతకాలం పనిచేశారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కంచర్ల రామయ్య కందుకూరు మున్సిపల్ చైర్మన్‌గా పోటీ చేయడానికి టిడిపి టికెట్ ఇవ్వడం జరిగింది. ఆ ఎన్నికలో కొన్ని ఆనివార్య కారణల వలన ఆయన పోటీ చేయలేదు. అనంతరం రామయ్య కందుకూరు పట్టణంలో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. 2014 ముందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో శ్రీకాంత్ కందుకూరు మండలం నుంచి జెడ్‌పిటిసి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈనెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి భారీ ఆదిక్యతతో విజయం సాధించడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గెలవడం కోసం తీవ్రంగా కషి చేశారు. కందుకూరుకు చెందిన తూమాటి మాధవరావు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తూమాటి మాధవరావును ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసిపి బరిలోకి దించింది. ఆ ఎన్నికల్లో మాధవరావుకు పోటీగా ఎవరు నిలవక పోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2014 శాసనసభ ఎన్నికలకు ముందే తూమాటి మాధవరావు కందుకూరు నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ ఎన్నికల్లో మాధవరావుకు టిక్కెట్ ఇవ్వలేదు. పోతల రామారవుకి టికెట్ ఇవ్వడంతో మాధవరావుకి పోటీ చేసే అవకాశం దొరకలేదు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పోతల రామారావు ఎన్నికల్లో గెలిచినప్పటికీ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ తర్వాత మాధవరావు కందుకూరు నియోజ కవర్గ వైసిపి ఇన్చార్జిగా నియమించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర కందుకూరు నియోజకవర్గంలో విజయవంతం చేయడానికి మాధవరావు తీవ్రంగా కృషి చేశారు. 2019 అసెంబ్లీ టిక్కెట్ కోసం మాధవరావు ప్రయత్నించినప్పటికీ ఇవ్వకుండా మానుగుట మహీధర్ రెడ్డికి ఇవ్వడం జరిగింది. పార్టీకి విధేయుడుగా ఉన్నందున మాధవ రావుకి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి గుర్తించడం జరిగింది. శ్రీకాంత్, తూమాటి మాధవరావు ఇద్దరు కందుకూరు నుంచి శాసనమండలి ప్రాథమిక వహించడం విశేషం.

కంచర్ల శ్రీకాంత్

మాధవరావు

క్రీడాకారులకు చేయూత

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : గంగపట్నం పాఠశాలలోని జాతీయ, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన 9 మంది క్రీడాకారులకు శనివారం అవెన్యూ పాఠశాల కరస్పాండెంట్ రూ.36వేలు విలువగల ట్రాక్ సూట్, స్పోర్ట్స్ స్పక్స్, స్పోర్ట్స్ షూస్‌లను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపట్నం పాఠశాలలోని విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ఫలితాలు అందిస్తున్నారని వారి ప్రతిభను గుర్తించి వారికి సాయం అందించామన్నారు. భవిష్యత్తులో క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.చలపతి, చైర్మన్ గోపి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కె ముజీర్, వంశీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కావలి : విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ప్రసాదరావు, వారి భార్య బీవీ.రత్నమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇటీవల పలు పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు గణితంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలలో ప్రతిభ కనబరచిన 20మందికి ముఖ్య అతిథుల ద్వారా మెమెంటో, గిఫ్ట్‌బాక్స్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ తన భార్య బీవీ రత్నమ్మ పేరుపై విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేస్తూ, విద్యార్థులలో నైపుణ్యత, మంచి, ప్రతిభ, ఆలోచనశక్తిని పెంపొందించే విధంగా తయారు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్.ఖాదర్ బాషా మాట్లాడుతూ 10వ పరీక్షలు సమీపంలో ఉన్నందువల్ల మీరు ఇష్టపడి, కష్టపడి చదివి మంచిమార్కులతో ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలన్నారు. మాజీ రాష్ట్రపతి ఉన్నత విద్యావేత్త ఎపిజె.అబ్దుల్ కలాం చెప్పినట్లు.. కలలు కనండి.. కలలు సాకారం చేసుకోండి అనే సూక్తిని విద్యార్థులు తప్పకపాటించాలని సూచించారు. విశ్రాంత లెక్చరర్ ఎం.కృష్ణ మూర్తి, విశ్వశాంతి రమణయ్య, బి.బాలిరెడ్డి, ఎం.వి.ప్రసాద్ రావు, షేక్ ఖాదర్‌బాషా, మొఘల్ శిరాజ్ బేగ్, ఎస్.డి.ఘనిబాషా, వై.రఘునాథ రావు, బి.గంగయ్య, విశ్రాంత, స్టేట్ బ్యాంకు ఉద్యోగి ఎం.ప్రభాకర్ శర్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో శనివారం కాలేరుగుంట సమీపంలోని గిరిజనులకు ఆర్.పుష్పావతి తన మొదటి జీతంతో తండ్రి ఆర్.పెద్దబాల నాయుడు పేరుపై భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత పుష్పావతి మాట్లాడుతూ కావలి పట్టణంలో పోస్టల్ ఉద్యోగిగా పని చేస్తున్న తను తన మొదటి జీతంతో తండ్రి పేరుపై పేదలకు అన్నదానం చేయాలనే ఉద్దేశంతో సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. తన తండ్రి పేరుపై పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాగే భవిష్యత్తులో కూడా తన తండ్రి పేరుపై సేవలు కొనసాగిస్తానని తెలిపారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : ఎస్.కె.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నిర్వహించిన విక్రమ సింహపురి యూనివర్సిటీ మెన్‌గేమ్స్ టోర్నమెంట్లో విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి అధ్యాపకులు విజయం సాధించారు. షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ సిహెచ్ మణికంఠ బ్యాడ్మింటన్ డబుల్ సిహెచ్ మణికంఠ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో మణికంఠ, విన్నర్ సాధించారు. టేబుల్ టెన్నిస్ డబుల్ విభాగంలో సిహెచ్ మణికంఠ, సుదీప్ రన్నర్ సాధించారు. అలాగే టెన్నిస్ సింగిల్స్ విభాగంలో రన్నర్ సాధించారు. ఈ విజయం సాధించిన అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు, అభినందనలు తెలియజేశారు.

కొనసాగుతున్న బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో 2వ రోజు శనివారం జరుగుతున్నాయి. రాష్ట్రస్థాయి ఇంటర్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలలో వివిధ జిల్లాల్లో నుంచి వచ్చిన బాలబాలికల క్రీడాకారులలో హోరాహోరీగా కలపడి బాలికల విభాగంలో గట్టి పోటీ ఎదుర్కొని శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరు జిల్లాలు బాలికలు తమ చట్టాని చాటుకొని సెమీఫైనల్స్ పోరులో నిలబడ్డారు. ఇదే బాల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొన్న బాలుర క్రీడాకారులు తమహవా కొనసాగిస్తూ ప్రకాశం, కర్నూల్, కృష్ణ జిల్లాలకు చెందిన బాలుర క్రీడాకారులు సెమీఫైనల్ రేసులో నిలుచారు. రేపటి ఆఖరి రోజు ఫైనల్స్‌లో జరగబోయే పోటీలలో బాలుర, బాలికల క్రీడాకారులు సెమీఫైనల్స్‌ను దాటుకొని ఫైనల్స్ విజయం మోగించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ ప్రెసిడెంట్ విజయశంకర్‌రెడ్డి తెలియజేశారు.

ఆత్మీయ ఆహ్వానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులను విశ్వజనని ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందను జమున కాంప్లెక్స్‌లోని ప్రముఖులు ఈతముక్కల మురళి వారి కార్యాలయంలో స్వయంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఏప్రిల్ 24న జరగబోవు సర్వారాపుపేటలోని ఏ-1 కన్వెన్షన్ అండ్ గ్రాండ్‌లో జరగబోయే సినీ, టీవీ అవార్డ్ వేడుకలకు ఆత్మీయ అతిథులుగా రావాలని కోరుతూ కావలి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గొరవనేనులు ఈతముక్కల బాల మురళీరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బి.శశిధరశర్మ, సినీనటులు, స్టార్ ఫిలిమ్ మేకర్ సిరాజ్ మొగల్, కన్వీనర్ జె.డి.ఫౌండేషన్, రెడ్‌క్రాస్ ప్యాటన్ మాకినేని అరుణను గౌరవపూర్వకంగా సన్మానించి మెమెంటోలు అందజేసి ఆహ్వానం పలికారు.

వరికుంటపాడులో సంగ్రామయాత్ర

ప్రజాశక్తి-వరికుంటపాడు : రానున్న పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ నేతలు వరికుంటపాడులో రెండో విడత మాదిగల సంగ్రామ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా 2014ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్‌సి వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం మాదిగలకు చేసిన మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టినట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి పందిటి అంబేద్కర్ అన్నారు. ఈ యాత్ర 24న జిల్లాకు చేరుకొని ఏప్రిల్ 3న జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. రానున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే బిజెపి ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డం కొంటామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జ్ గొల్లపల్లి శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ నేతలు వెంకటేశ్వర్లు, దేవిద్, సుకుమార, లాజారు, రవితేజ, పాలు, మోష, దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు, గణిత సామర్థ్యాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : నల్లబల్లపై విద్యార్థుల తెలుగు, గణిత సామర్థ్యాలను మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని ఎంపిపిఎస్ కుర్రపల్లి పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతుల వారీగా విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్య సామర్థ్యాలను పరిశీలించి నల్లబల్లపై విద్యార్థుల తెలుగు, గణిత సామర్థ్యాలను పరిశీలించి 4, 5వ తరగతి విద్యార్థులకు కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగించడం ఈ నాలుగు ప్రక్రియలు తప్పనిసరిగా వచ్చి ఉండాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులకు పరిసరాలను పరిచయం చేస్తూ బోధన చేయాలని సూచించారు. పాఠ్యపుస్తకాలలో ఉండే అభ్యాసాలే కాకుండా ఉపాధ్యాయులు తమ సొంతంగా అభ్యాసాలు తయారుచేసి ప్రతిరోజు విద్యార్థులకు హోంవర్క్ ఇవ్వాలన్నారు. క్రమం తప్పకుండా ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులకు వర్క్‌బుక్‌లను పూర్తి చేసే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బియ్యం లారీ బోల్తా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై తెల్లవారుజామున నెల్లూరు నుండి తెలంగాణ మహబూబ్ నగర్ బియ్యం లోడుతో వెళుతున్న లారీ వెంకట్రావుపల్లి వద్ద సింధూర దాబాకు సమీపంలో అదుపుతప్పి బియ్యం బోల్తా పడింది. డ్రైవర్‌కు చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు. రైస్ మిల్లర్ వారు ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

614 పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి డిసిపల్లి క్లస్టర్‌కు చెందిన రైతులు శనివారం 683పొగాకు బేళ్లను రైతులు తీసుకురాగా వీటిలో 614బేళ్లను పలు కంపెనీల వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 21పొగాకు బేళ్లను తిరస్కరించి నారు. వీటిలో ఎన్‌ఎస్ 003ఎన్ బి05, సిఆర్ 13నన్నాయని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 కాగా కనిష్ట ధర రూ.188, సగటు ధర రూ.198.05 నమోదైందని, ఈ వేలంలో 7మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

అన్నదాతలను ముంచిన అకాలవర్షం

- లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి-అల్లూరు : తమ శ్రమను పెట్టుబడిగా పెట్టి ఆరుగాలం శ్రమించిన రైతన్నకు అకాల వర్షం తీవ్ర నిరాశను మిగిల్చింది. శుక్ర, శనివారం మండలంలో అకాల వర్షం కురిసిన కారణంగా అన్నదాతలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. బీభత్సంగా కురిసిన వర్షానికి వరి కోత యంత్రాలు అర్థాంతరంగా ఆగిపోయింది. అలాగే పంట పొలాల్లో ధాన్యాన్ని బయటకు తరలించేందుకు వెళ్లిన ట్రాక్టర్లు ఇరుక్కొన్న కారణంగా రైతుల బాధలు వర్ణణాతీతం. త్రిబులార్ షుగర్ లెస్ 21 వెయ్య ఉండగా వర్ష బీభత్సం కారణంగా 18,500, బీపీటీల ధర రూ.18,500 ఉండగా దళారులు, డీలర్లు దగాతో రూ.17,500 తగ్గించారని బోరన విలపించారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షంతో ధాన్యాన్ని ఆరబెట్టుకోలేక ధాన్యంలో వేడి శాతం ఎక్కువై అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వివరించారు. అనేకమంది తడిసిన ధాన్యాన్ని భద్రపరచుకునేందుకు నానా ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక చెర్లో సంఘం గిరిజన కాలనీలో శనివారం కురిసిన అకాల వర్షానికి చౌటూరు పద్మమ్మ ఇంట్లో అకస్మాత్తుగా పిడుగు పడిందని స్థానికులు తెలియజేశారు. కుటుంబ సభ్యులు వరండాలో ఉండగా పిడుగు మిద్దెపై పడడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని లేదని ఈ కారణంగా ఇంట్లో టీవీ,విద్యుత్ వైర్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు తెలిపారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ చైర్మన్ దాసరి పోలయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

విరిగిన స్తంభాలు అంధకారంలో గ్రామాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో శనివారం వీచిన వాన గాలికి విద్యుత్ స్తంభాలు విరగడంతో పలు గ్రామాలలో అంధకారం ఏర్పడింది. జమ్మవరం గ్రామంలో 3స్తంభాలు, కాకర్లపాడులో రెండు స్తంభాలు విరిగి పడ్డాయని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కురిసిన వర్షం వల్ల వరి, పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలి వల్ల వరి పంట తడవడం పత్తి రైతులు ఈ వర్షం వల్ల పత్తి చెట్లు గాలికి ఎగిరి పోయాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఏదేమైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి మండలంలోని జమ్మవారం, కాకర్లపాడు, చిరమణ తదితర గ్రామాలకు విద్యుత్ అంత రాయం లేకుండా చూడాలని గ్రామాల ప్రజలు కొరుకొంటున్నారు.

రైతులను నట్టేట ముంచిన వర్షం

ప్రజాశక్తి-సంగం : మండలంలోని రైతులు పండించిన ధాన్యం తినబోయే సరికి వర్షం రావడంతో రైతులను నట్టేట ముంచింది. మండలంలోని రైతులు 9500 ఎకరాలను వరిని సాగు చేసి ఉన్నారు. రైతులు రేణుక పగలనక రైతుల కష్టాన్ని నట్టేట ముంచేసింది. రైతులు ఎకరానికి రూ.30 వేలు ఖర్చు చేసి ఉన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులు వస్తే రావాలని ఆందోళన చెందారు చెందుతున్నారు. ఈ వర్షంతో వడ్లరాసులు తడిసి ముద్దయ్యాయి. వరి కోత దశలో ఉన్న వర్షంతో ఒడ్లు రాలిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే రైతులు 40శాతం వరి కోతలు జరిగి ఉన్నాయి. నాలుగు వేల ఎకరం వరిపాతం జరిగి ఉన్నాయి మిగతా వరి కోతలు జరగాల్సినవి ఉంది. ఈ వర్షం ఉంటే రైతులు తీవ్ర ఇబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే దళారులు రేటు తగ్గించ రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీపీటీలు పుట్టి రూ.18000 ఉంటే ప్రస్తుతం పుట్టి రూ.16,000 లెక్కన దళారులు విక్రయిస్తున్నారు. ఏడాది రైతులకు రేట్లు అనుకూలంగా ఉన్నాయని రైతులు అనుకుంటున్నారు. పలుసార్లు అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయమని విన్నవించుకున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతులకు వాపోయారు. ఈ విషయంపై అగ్రికల్చర్ ఎఒ శ్రీహరిని వివరణ కోరగా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు దృష్టికి తీసుకువెళ్లను పేర్కొన్నారు. ఈ వర్షం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈవర్షం ఇప్పటికీ ఆగిపోతే రైతులను వరి కోతలు జరుగుతాయని ఆయన తెలిపారు.

వర్షాలతో నేలకొరిగిన వరిపైర్లు

ప్రజాశక్తి-బిట్రగుంట : శనివారం కురిసిన వర్షానికి బోగోలు మండలంలోని తెల్లగుంట, నాగులవరం, తాళ్లూరు, సుందరవారికండ్రిగ, జక్కపల్లి గూడూరు, జువ్వల దిన్నె, ముంగుమూరు, ఎపి కండ్రిక గ్రామాలలో రైతులు కోతకు సిద్ధంగా ఉన్న వారి పేర్లు నేలకొరవడతో రైతులు ఆందోళన చెందు తున్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : విజయవాడ డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్లో శనివారం ఉరుములు మెరుపుల పిడుగులతో పడిన వర్షాలకు రైల్వే సిగ్నల్ ప్యానల్ దెబ్బతిన్నంతో పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. యుద్ధ ప్రాతిపదికన రైల్వే సిబ్బంది మనమ్మతులు చేయడంతో పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ గూడ్స్ రైళ్లు ఆలస్యంగా నడిచాయి అని రైల్వే కార్మికులకు తెలిపారు.

ఆత్మకూరులో గాలివాన బీభత్సం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట కోత దశకు వచ్చేసరికి ప్రకతి కన్నెర్ర చేసింది. గాలి వాన బీభత్సం చేయడంతో పలు గ్రామాలలో కోత దశలో ఉన్న వారి పైరు నేల కొరిగింది. రైతులు తీవ్రంగా కోట్లాది రూపాయలు నష్ట పోతున్నారు. ఆత్మకూరు మండలంలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో గాలి వాన బీభత్సం సృష్టించింది. పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టపడి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసినా వారిపైరు ప్రస్తుతం కోతలో జరుగుతున్న సమయంలో గాలివాన నట్టేట ముంచాయని రైతులు వాపోతున్నారు. క్షణాల్లో ఆకాశంలో కారు మేఘాలు కమ్ముకొని గాలులు మొదలయ్యాయని పలుచోట్ల వర్షంతో పాటు ఒకటి రెండు వడగల్లు వర్షం పడ్డాయని వాసిలి గ్రామస్తులు తెలిపారు. రోడ్లపై ఆరబెట్టుకున్న వరి ధాన్యం పట్టలతో కప్పి జాగ్రత్త పడ్డారు. అయినా కొంతమేర తడిచే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆత్మకూరు పట్టణంలో అనంత హాస్పిటల్ ప్రాంగణంలో టెంకాయ చెట్టు విరిగిపడి కరెంటు తీగలపై పడటంతో స్థానికులు ఆ సమయంలో ఎవరు ఆ ప్రాంతంలో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు విద్యుత్‌శాఖ లైన్‌మెన్ కృష్ణారెడ్డికి తెలపడంతో వెంటనే స్పందించిన కృష్ణారెడ్డి చెట్లను తొలగించి విద్యుత్ మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా అందజేశారు. పలు గ్రామాలలో వరిపైరు నేలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆందోళన వ్యక్తం చేస్తున్న మహిళలు

రేషన్ ఇవ్వడంలేదని మహిళలు ఆందోళన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని 19వ వార్డు ఎసిఎస్ఆర్ కాలనీ పరిధిలో గత మూడు నెలల నుండి రేషన్ సక్రమంగా ఇవ్వడం లేదని శనివారం స్థానిక మహిళలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా సరిగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం ఈనెల 19 లాస్ట్ డేట్ అయినా ఇప్పటికీ రేషన్ పంపిణీ చేయలేదని ఆందోళన చెందారు. పేద ప్రజలమైన తాము కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, రేషన్ బియ్యంపై ఆధారపడి బతుకుతున్న తమకు నెలనెలా సక్రమంగా రేషన్ అందకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వారిని రేషన్ పంపిణీ చేయడం లేదు అడిగితే మీరు ఎవరికైనా చెప్పుకోండని సమాధానం చెబుతున్నారని వివరించారు. అదేవిధంగా రేషన్ బియ్యం నాణ్యత లేదని, రబ్బరు బియ్యం కలిసి వస్తున్నాయని కొన్నిచోట్ల మంచి బియ్యం సరఫరా చేస్తున్నారని పేదవాళ్లకు మాత్రం రబ్బరు బియ్యం పంపిణీ చేస్తున్నారని ఆందోళన చెందారు. గతంలో రేషన్‌షాపు దగ్గరకి పోయి తెచ్చుకునే వాళ్లమని ఇప్పుడు ఈ వాహనాలు పెట్టి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆందోళన చెందారు. అధికారులు స్పందించి తమకు సకాలంలో రేషన్ బియ్యం అందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్-ఎస్ఆర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

పలువురికి 'కాకర్ల' ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆర్థికసాయం చేస్తున్న దృశ్యం

మెట్టప్రాంత ప్రజలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలకు నియోజకవర్గంలోని ప్రజల దీవెనలు వెలువెత్తుతున్నాయి. శనివారం మండల పరిధిలోని క్రిష్ణంపల్లి గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ పర్యటించి గ్రామ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం యాక్సిడెంట్‌లో కాలు పోగొట్టుకున్న ఉజల రమణారెడ్డికి రూ.20 వేలు, ఉదయగిరి బి.సి.కాలనీలో పక్షవాతంతో బాధపడుతున్న షేక్.అహ్మద్ భాషాకు రూ.20వేలు, అదే కాలనీలో పక్షవాతంతో బాధపడుతున్న షేక్ మహమ్మద్ బాషాకు రూ.10వేల అదే గ్రామంలో ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతున్న షేక్.బషీర్ రూ.10వేలు తక్షణ ఆర్థికసాయం అందజేసి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన మెట్ట ప్రాంతమైన మన నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం రూపొందించామని ముఖ్యంగా నిరుద్యోగం నిర్మూలన ఆరోగ్యం విద్యపై మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా అధికంగా మండలాలలో పేదప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి కుటుంబాలకు అండగా భరోసాగా నిలిచేందుకు ట్రస్టు ద్వారా తక్షణ ఈ ఆర్థికసాయ కార్యక్రమంను చేపడుతున్నామన్నారు. గ్రామ ప్రజలు తమ అభివృద్ధికి తాము అండగా ఉంటామని తమ దీవెనలు మీకు ఎల్లవేళలా ఉంటాయని గ్రామ మహిళలు పెద్దలు పాల్గొని ఆయన అభినందించారు. ముందుగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి బలపరిచిన అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ అత్యధిక మెజారిటీతో గెలుపొందినందుకు ఆయనకు హార్థిక శుభాకాంక్షలు తెలిపి గెలుపునకు కృషి చేసిన నియోజకవర్గ పట్టభద్రులందిరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెండ్యాల మాధవరావు, లాయర్ రామారావు, పెండ్యాల పుల్లయ్య, కంచమరెడ్డి చిన్ననారాయణరెడ్డి, మన్నెబాల తిరుపతయ్య, నారాయణ, మేండేపల్లి వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం

ప్రజాశక్తి-కావలి

2024 ఎన్నికలకు ఈ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని, జగన్ ప్రభుత్వానికి ఈ ఎన్నికలు ఒక రిఫరెండమ్ అని టిడిపి కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 105 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే ఎలాంటి ఫలితాలు వచ్చాయో అందరూ చూశారని, జగన్ ప్రభుత్వంపై విద్యావంతులకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమైందన్నారు. ప్రజల గొంతు నొక్కేస్తే, రాష్ట్రాన్ని అధోగతి పాలుచేస్తే ఇలాంటి తీర్పే వస్తుందని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర ప్రజలు మొత్తం పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలకు 105 నియోజకవర్గాల్లో సెమీఫైనల్ లాంటి ఎన్నికలు జరిగాయన్నారు. అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలుచేస్తే ఏమవుతుందన్నదానికి ప్రజలు తీర్పు ఇచ్చారని తెలియజేశారు. రాబోవు 2024 ఎన్నికల్లో కూడా ఇదే పునరావృతమవుతుందని, టిడిపి అధికారంలోకి రాబోతుందని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవబోతున్నారని స్పష్టం చేశారు. తూర్పు పశ్చిమ ఉత్తరాంధ్ర రాయలసీమ పట్టభద్రులు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు వందనాలు తెలిపారు. మంచి తీర్పునిచ్చి వైసిపికి బుద్ధి వచ్చేలా చేసినందుకు పట్టభద్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి పట్టణ మహిళ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేకును కత్తిరించి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమాలలో కావలి పట్టణ, రూరల్ మండలాల నుండి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కొండాపురం

వైసిపి పతనం ప్రారంభమైందని టిడిపి మండల కన్వీనర్ మార్నేని ఓంకారం అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉత్తరాంధ్ర తూర్పు రాయలసీమ పశ్చిమ రాయలసీమ ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధించడం దీనికి నిదర్శనమన్నారు. సైకో పాలన నుండి నుండి ప్రజలు విముక్తి కోరుతున్నారని మేధావులు విద్యావంతులు నిరూపించారని తెలిపారు. వారికి తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఈ విజయం ప్రజల విజయమని అన్న ఆయన ఈ విజయం కోసం అహర్నిశలు కష్టపడిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు వామపక్ష నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గడిచిన నాలుగేళ్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని టిడిపి నాయకులు కార్యకర్తలపైన వందలకు పైగా తప్పుడు కేసులు పెట్టి రాష్ట్ర ప్రజలకు భయభ్రాంతులకు గురి చేశారని వీరు పాలనను విసిగించుకున్న ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ ఎన్నికలను ఆదర్శంగా తీసుకొని ఇదే ఉత్సాహంతో టిడిపి నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చెరుకూరి వెంకటాద్రి, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ, యారవ కృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గద్దె రాగయ్య, మాజీ మండల కన్వీనర్ తలపనేని నారాయణ, రమేష్, గొడవలురు సర్పంచ్ బద్దిపూడి మాచర్ల, నర్రా నారాయణ, దాసరి అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని నందమూరి తారక రామారావు గారి విగ్రహం వద్ద వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తెలుగు తమ్ముళ్ల హర్షధ్వానాల మధ్య సంబరాలు అంబరాన్నంటాయి. రాష్ట్రంలో జరిగిన తూర్పు, పశ్చిమ, ఉత్తరాంధ్ర, రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజారిటీ సాధించడంతో కావలి నియోజకవర్గ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి, భారీ కేకును కత్తిరించి, వచ్చిన వారందరికీ పంచిపెట్టారు. ముందుగా నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేశారు. జై తెలుగుదేశం.. జై జై తెలుగుదేశం అనే నినాదాలతో ట్రంకు రోడ్డులోని ఎఎంబేకరీ సెంటర్ మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి అలేఖ్య, జ్యోతి బాబురావు, ఆవుల రామకృష్ణ, బూచి రవియాదవ్, మొగిలి కల్లయ్య, ఉప్పుటూరు బాలగురుస్వామి, తటవర్తి వాసు, గొట్టిపాటి రాము, శానం హరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడంతో మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గంగపట్నం చాముండి అమ్మవారి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం గంగపట్నం సెంటర్ వద్ద నినాదాలతో టిడిపి నాయకులు కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఈ గెలుపు 2024లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో టిడిపి గెలుపుకు నాంది అన్నారు. వైసిపి అరాచకా పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. జిల్లా కార్యనిర్వక కార్యదర్శి చెంచు కిషోర్‌బాబు మాట్లాడుతూ ఈ గెలుపు ఆరంభం మాత్రమేనని ముందు ముందు టిడిపి విజయాలను వైసిపి ప్రభుత్వం కుట్రలో కుతంత్రాలతో నియంత్రణించలేనన్నారు. సమిష్టిగా కృషి చేసి విజయానికి తోడ్పడిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, బొద్దుకూరు సుధాకర్, గుండాల కృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి కంచర్ల శ్రీకాంత్ అఖండ విజయం సాధించారని పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం పిఎస్ఆర్ కళ్యాణ మండపం నుండి అఖండ జ్యోతులతో ర్యాలీగా బయల్దేరి రాజుపాలెం కోడలి సెంటర్లో బాణాసంచాలో పేల్చి కంచర్ల శ్రీకాంత్ అఖండ విజయాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని వైసిపికి తగిన గుణపాఠం కంచర్ల శ్రీకాంత్ అఖండ విజయంతో జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమికి సంకేతాలని తెలిపారు. విద్యావంతులు ఆలోచనలతో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకే కంచర్ల శ్రీకాంత్ అఖండ మెజార్టీతో గెలిపించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గొప్ప కూలేందుకు త్వరలోనే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, ఇంకా మల్లారెడ్డి, వీరేంద్ర, కరకట మల్లికార్జున, నాటక రాణి వెంకట్ కృష్ణ చైతన్య, మదన్ మోహన్ రావు, ఎంపిటిసి గరికిపాటి రాజేంద్ర, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సోదరులకు ధన్యవాదాలు



ప్రజాశక్తి-కావలి : పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపికి అండగా నిలిచిన రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సోదరులకు, నాయీ బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు, టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 3 ప్రాంతాలు, 9 జిల్లాలు, 108 నియోజకవర్గాల్లో పట్టభద్రులు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వేస్తానని, డిఎస్‌సి వేస్తానని, ఉద్యోగాలు కుప్పలు కుప్పలువేస్తానని మాట చెప్పి, మడమ తిప్పిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి నిరుద్యోగ యువత ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. బహుశా మొట్టమొదటి సారి పట్టభద్రుల ఎలక్షన్ బై పోల్ జరిగినట్లు ఉందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే, యువతకు ఉద్యోగాలు రావాలంటే, సామాన్య ప్రజలు వలసలు వెళ్లకుండా ఉండాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించి, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చెయ్యాలని నాయీ బ్రాహ్మణులకు పిలుపునిచ్చారు.

అధికార పార్టీకి సరైన గుణపాఠం

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపికి తిరుగులేదని, రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో ప్యాన్ స్పీడ్‌ను ఏ పార్టీ నిలువరించలేదంటూ అధికార గర్వంతో రెచ్చిపోతున్న నాయకులకు ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పకనే చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తూర్పు, పశ్చిమ, ఉత్తరాంధ్ర రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులకు పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారు. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు తలొగ్గి ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులు స్వల్ప ఆధిక్యతతో గెలుపొందారు. పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల్లో మాత్రం వైసిపి నాయకులకు, ప్రభుత్వానికి ఓటర్లు తమ ఓటు అనే వజ్రాయుధంతో తగిన గుణపాఠం చెప్పారు. పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను ఒక్కసారి పరిశీలిస్తే వైసిపి అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించడంలో వేల సంఖ్యలో వెనుకబడ్డారు. 108 నియోజకవర్గాల పరిధిలో జరిగిన ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు లభించిన ఓట్లు వైసిపి అభ్యర్థులకు చెమటలు పట్టించాయి. ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల్లో పిడిఎఫ్ అభ్యర్థులు, అధికార పార్టీకి చెందిన వైసిపి అభ్యర్థులు స్వల్పమైన ఓట్ల తేడాతో గెలిచి మ.మ. అనిపించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు సమయంలో సుమారుగా వెయ్యి ఓట్లకు పైగా చెల్లని ఓట్లు పోలైనట్లు నిర్ధారించారు. ఈ అంశాన్ని పరిశీలిస్తే ఓటు ఏ విధంగా వేయాలో తెలియని వారు విద్యార్థులకు ఏ విధంగా విద్యాబోధన చేయగలరో ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. అంతే కాదు ఇంత మొత్తంలో చెల్లని ఓట్లు పోలైనాయంటే అధికార పార్టీ ఎటువంటి వారిని ఉపాధ్యాయులుగా గుర్తించి ఓటర్లుగా నమోదు చేసిందో అర్థమవుతుంది. అధికార పార్టీకి చెందిన నాయకులు గెలుపే ముఖ్యమని భావించి అర్హత లేని వారిని అక్రమ పద్ధతుల్లో ఓటర్లుగా నమోదు చేసినప్పటికీ చివరి వరకు పిడిఎఫ్ అభ్యర్థులు అధికార పార్టీ అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రూరల్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డు పట్టుకొని నిలబడి సమావేశాలు సజావుగా సాగనివ్వకుండా అడ్డు తగులుతున్నాడన్న కారణంగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఈ సమావేశాలు జరిగినన్ని రోజులు తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ చర్యలను ఖండిస్తూ రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన కార్యాలయంలో మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని, సభలో 5 నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని కోరితే అనుమతించని స్పీకర్ , తనను దూషించేందుకు మాత్రం సహచర మంత్రులకు మాత్రం కోరిన వెంటనే మైక్ ఇచ్చి అనుమతులు ఇవ్వడం ఎంత వరకు న్యాయమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 24వ తేదీన రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుడు, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నగరం నుంచి 200 కార్లతో భారీ ర్యాలీగా టిడిపి నాయకులు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో పార్టీలో చేరేందుకు మార్గం సుగమనమైంది.

ఓగూరు గ్రామ పంచాయతీ కార్యాలయం

టెండరు ప్రకటన

తేది: 17-03-2023

కందుకూరు మండలం, ఓగూరు గ్రామ పంచాయతీ నందు 2023-2024 సంllనకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 25-03-2023 గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10-00 గంllల నుండి మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీల్డు టెండరు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరాలు	పోస్టులు	కాల పరిమితి	ధరావత్తు
1.	PWS స్కీము టర్న్‌కాక్	03	01.04.2023 నుండి 31.03.2024 వరకు	రూ.200/-
2.	ఆటో డ్రైవర్	01	01.04.2023 నుండి 31.03.2024 వరకు	రూ.200/-
3.	ఎలక్ట్రీషియన్	01	01.04.2023 నుండి 31.03.2024 వరకు	రూ.200/-
4.	స్వీపర్లు	02	01.04.2023 నుండి 31.03.2024 వరకు	రూ.200/-

సం/- పంచాయతీ కార్యదర్శి,
ఓగూరు గ్రామ పంచాయతీ, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.